తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ బుధవారం 25 - 03 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3

## గౌడ సంక్షేమ సంఘం

# శాలిగౌరారం మండల అధ్యక్షునిగా శంకర్ గౌడ్

ప్రజావారధి/శాలిగౌరారం

గౌడ సంక్షేమ సంఘం శాలిగౌరారం మండల అధ్యక్షునిగా శాలిగౌరారం మండలం రామగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు శంకర్ గౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్ ఫిలింనగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్ చేతుల మీదుగా శంకర్ గౌడ్ నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన



నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన పొట్టపాక సైదులు తండ్రి లచ్చయ్య ఇటీవల మృతి చెందగా మోత్కూర్ హైస్కూల్ 2005-06 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. లచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కూరెళ్ల రాజశేఖర్, ఎడ్ల యాకు, గుమ్మడవెల్లి పరుశురాములు, జింకల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పనకబండ గ్రామానికి విద్యుత్ లైన్‌మెన్‌ను నియమించాలి



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి విద్యుత్ లైన్ మెన్ ను నియమించాలని సర్పంచ్ లోతుకుంట రేణుకఅనిల్ కుమార్ కోరారు. మంగళవారం మోత్కూర్ ట్రాన్స్ కో ప్రభాకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో, వ్యవసాయ బావుల వద్ద కరెంటు సమస్యలు తలెత్తితే చేసేవారు లేరని దీంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బంద ులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరెంటు సమస్యలు తలెత్తిన సమయంలో విద్యుత్ అధికా రుల దృష్టికి తీసుకెళ్తే ఒక్కోసారి రోజుల తరబడి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. వెంటనే గ్రామానికి లైన్ మెన్ తో పాటు అసిస్టెంట్ లైన్ మెన్ ను కూడా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధారపు మల్లేష్, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరకొర నిధుల కేటాయింపులతో..

# ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

- కాంగ్రెస్ ఎన్నికల హామీని విస్మరించింది
- విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం



ప్రజావారధి/మోత్కూరు

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకూర నిధులు కేటాయించిందని విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ పాట చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ విమర్శిం చారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూర్ లో విద్యారంగానికి రాష్ట్ర ప్రభు త్వం బడ్జెట్ లో అరకొర నిధులు కేటాయించ డాన్ని నిరసిస్తూ బడ్జెట్ ప్రజలు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ఎన్నికల హామీలు విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు కేవలం 8 శాతం నిధులే కేటాయించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. పదివేల కోట్ల పెండింగ్ రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ఉంటే ప్రభుత్వం కేవలం రూ. 4343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.1000 కోట్లు, చాకలి ఐలమ్మ యూనివర్సిటీ కి రూ.400 కోట్లు కేటాయించి మిగతా యూనివర్సిటీ లకు మొండి చేయి చూపారని తెలిపారు. యంగ్ ఇండియా సమీకృత స్కూళ్లకు రూ.5వేల కోట్లు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పరిస్థితి, సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా స్కూళ్ల ఊసే లేదన్నారు. కొత్త డిగ్రీ, ఇంటర్ కాలేజీల ప్రస్తావనే, స్కూళ్ల స్వంత భవనాలు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు జిట్ట గౌతం, కరుణాకర్, చందు , బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ స్మశాన వాటికలో వసతులు కల్పించాలి



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని రూ.కోటి రూపాయలతో చేపట్టిన స్మశాన వాటికలో నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారని, సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బందెల శ్రీను తెలిపారు. స్మశాన వాటికలో పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దహన సంస్కారాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.కోటి నిధులతో స్మశాన వాటిక నిర్మాణం చేపట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు మూర్తి పనులు పూర్తి చేయక అలాగే వదిలేసిందని దేనితో స్మశానవాటికలో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. అసంపూర్తి పనులను పూర్తి చేసి స్మశానవాడికలో అన్ని రకాల వసతులు కల్పించాలని ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, కూరెళ్ల సందీప్, కూరెళ్ల సతీష్, కూరెళ్ల రాములు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో..
# ప్రతిపక్షాన్ని అణిచివేయాలనుకోవడం అవివేకం

**ప్రజావారధి/మోత్కూరు**

ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడాన్ని జీర్ణించుకోని ప్రభుత్వం అక్రమ అరెస్టులతో అణిచివేయాలనుకోవడం అవివేకమని బీఆర్ఎస్వీ మోత్కూరు మండల అధ్యక్షుడు పబ్బు ప్రవీణ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్వీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మోత్కూరులో పోలీసులు ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకుడు కూరెళ్ల పరమేష్‌ను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతు నొక్కుతుందని, బయట ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయకుండా



అరెస్టులతో అడ్డుకుంటుందని విమర్శించారు. విద్యార్థి, నిరుద్యోగులు, ప్రజలు, రైతుల పక్షాన చేసే పోరాటం ఆగదని, అక్రమ నిర్భంధాలకు పాల్పడినా తమ పోరాటం ఆగదన్నారు.